# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 26-11-2025 | పేజీలు : 12




## నేడు దీక్ష దివాస్ సన్నాహక సమావేశం

కేటీఆర్ రాక : మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

మిగతా 12లో...

# మోగిన నగారా



వరంగల్, నవంబరు 25 : తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల నగారా మోగింది. గురువారం (నవంబరు 27) ప్రారంభమయ్యే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ.. డిసెంబర్ 17 నాటికి పూర్తికానుంది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మంగళవారం షెడ్యూల్ విడుదల చేశారు. ఎస్ఈసీ కార్యాల యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు సభ్యుల స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత.. అదేరోజు ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. డిసెంబరు 11, 14, 17 తేదీల్లో పోలింగ్ ఉంటుందని.. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు.



## నాసిరక సీసీ రోడ్లకు అధికారులు
# వత్తాసు పలుకుడేనా..
### ప్రజాధనం వృధా అవుతున్న పట్టింపేది..



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గోదావరి పరివాహక ప్రాంత రైతుల కోసం ఇటీవల ప్రభుత్వం ఎన్నో లక్షల వెచ్చిస్తు సిసి రోడ్లు వేస్తున్న క్రమంలో నాసిరకంపై అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది ప్రశ్నగా మారిందని ఈ ప్రాంత రైతులు వాపోతున్నారు. వాస్తవ పరిస్థితులకు వెళితే గత రెండు రోజుల నుండి వరుస కథనాలు వస్తున్నప్పటికీ ఆ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నేరత్తనట్టుగా వ్యవహరించడం ఏంటనీ మండల ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నరు. అయినా కునుకు లేదు పలుకు లేదు అన్నట్టుగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలకు దారితీస్తుంది. అక్రమార్కులు నాణ్యతను గాలికి వదిలేసి వారి ఇష్ట రాజ్యాంగ రోడ్లు వేస్తూ సొమ్ము చేసుకోవడం సరి పాటి అయిపోయింది.

మిగతా 3లో...

# ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** టాస్క్ ఆధ్వర్యంలో టెలి పర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను ములుగు జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..టాస్క్ కేంద్రం ఆధ్వర్యంలో టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగఅవకాశాలు 2024 - 25 సంవత్సరంలో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువత అర్హులని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని , ఆసక్తిగల యువత 96184 49360 నెంబర్ ద్వారా లేదా పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు డిసెంబర్ 01న ములుగు రీజినల్ సెంటర్ లో సెలక్షన్ నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు 9 రోజులపాటు శిక్షణ అందించబడుతుందని తెలిపారు. అనంతరం టెలి పర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు రూ. 20 వేల రూపాయల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని, ములుగు జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**ఆంగ్ల భాషలో విద్యార్థులు మెరుగ్గా ఉండాలి-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దర్గా కాజీపేట జాగీరు ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు అయోధ్య పురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాజీపేట జాగీర్ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగో తరగతులను కలెక్టర్ సందర్శించారు. నాలుగో తరగతిలో ఉపాధ్యాయురాలు ఆంగ్లంలో పాఠ్యాంశం చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించారు. తెలుగు ఆంగ్ల మాధ్యమ పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడో తరగతిని కలెక్టర్ సందర్శించి గణిత సబ్జెక్టును బోధిస్తుండగా కలెక్టర్ విద్యార్థులను గణితానికి సంబంధించిన ప్రశ్నలను వేయగా విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఉపాధ్యాయురాలు బ్లాక్ బోర్డుపై కూడికలు, తీసివేతల లెక్కలను రాయగా విద్యార్థులు సమాధానాలను రాశారు. ఆంగ్లంలో పఠనం చేసిన విద్యార్థులను, లెక్కలను రాసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. అయోధ్య పురం లోని పాఠశాలలో తరగతులను కలెక్టర్ పరిశీలించి ఎంతమంది విద్యార్థులు చదువు తున్నారని, అందరికీ పాఠ్యపుస్తకాలు ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను పరిశీలించి, విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడే విధంగా, రాసే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆంగ్ల భాష లో మెరుగ్గా ఉండేవిధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులను ముందు కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, చదవడం, రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ మన్మోహన్, ఎంఈవో మనోజ్ కుమార్, తహసీల్దార్ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రజనీ కుమార్**



**హసన్‌పర్తి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ శ్రేణి ప్రతి ఇంటా పని చేసి గెలుపు సాధించాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రజనీ కుమార్ పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన అతిథులుగా రాష్ట్ర నాయకుడు కుమారస్వామి, రాష్ట్ర%-%ఆత్మ చైర్మన్ చంద్రమోహన్, ఇంచార్జి సుదర్శన్, నాయకులు కుమార్ యాదవ్, జెట్టి రాజేందర్ తదితరులు హాజరయ్యారు. సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో గ్రామంలో ఆసక్తి ఉన్న సర్పంచ్ అభ్యర్థుల పేర్లు నమోదు చేసుకున్నారు. గ్రామంలోని అందరినీ ఏకతాటిపైకి తీసుకొని ఒకే మంచి అభ్యర్థిని ఎంపిక చేసి వారి పేరును పంపించాలని మండల కమిటీ సూచించింది.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 'మహా రైతు దీక్ష'




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను మరియు వరంగల్ రైతు డిక్లరేషన్‌ను విస్మరించిందని నిరసిస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హనుమకొండ, బాలసముద్రం ఏకశిలా పార్క్ వద్ద భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన "మహా రైతు దీక్ష" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్స లక్ష్మీ నర్సయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు ఎన్నో మాయమాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అన్నదాతలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డా. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్, నాయకులు రావు పద్మ రెడ్డి, డా. కాళి ప్రసాద్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**సివిల్ సప్లై డిటి భద్రు నాయక్ పాల్గొన్నారు**

**హనుమకొండ నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి జాప్యం జరగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి త్వరగా మిల్లులకు తరలించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు జానకిపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వివరాలను అదనపు కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు, సరిపోను గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహణ, ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం, సివిల్ సప్లై డిటి భద్రు నాయక్, ఏపిఓలు లోకనాథం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# నాసిరకం సీసీ రోడ్లకు అధికారులు వత్తాసు పలుకుడేనా..

**ప్రజాధనం వృధా అవుతున్న పట్టింపేది..**







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గోదావరి పరివాహక ప్రాంత రైతుల కోసం ఇటీవల ప్రభుత్వం ఎన్నో లక్షల వెచ్చిస్తు సిసి రోడ్లు వేస్తున్న క్రమంలో నాసిరకంపై అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది ప్రశ్నగా మారిందని ఈ ప్రాంత రైతులు వాపోతున్నారు. వాస్తవ పరిస్థితులకు వెళితే గత రెండు రోజుల నుండి వరుస కథనాలు వస్తున్నప్పటికీ ఆ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నేరత్తనట్టుగా వ్యవహరించడం ఏంటనీ మండల ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నరు. అయినా కునుకు లేదు పలుకు లేదు అన్నట్టుగానే అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలకు దారితీస్తుంది. అక్రమార్కులు నాణ్యతను గాలికి వదిలేసి వారి ఇష్ట రాజ్యాంగ రోడ్లు వేస్తూ సొమ్ము చేసుకోవడం సరి పాటి అయిపోయింది. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం ప్రజా సొమ్ముని దుర్వినియోగం చేస్తుంటే అధికారులు మనం ఉండడం గల కారణాలు తెలియ రావాల్సి ఉంది ఇలాంటి క్రమంలో అధికారులు వీటిపై పూర్తిగా పకడ్బందీ చర్యలు తీసుకుంటెనే ఇలాంటి కాంట్రాక్టర్లు మరోసారి నాణ్యత విషయంలో వెనకాడ బోరని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం సీసీ రోడ్డుపై పూర్తి విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.




# టి.ఎస్.జే.యు జిల్లా మీడియా ఇంచార్జి మరియు ఆర్గనైజేషన్ సెక్రటరీగా నాగపురి అవినాష్ నియామకం

**వరంగల్ సిటీ, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టి.ఎస్. జె.యు) వరంగల్ జిల్లా మీడియా ఇంచార్జ్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరంగల్ తూర్పు నియోజకవర్గం కరీమాబాద్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టు నాగపురి అవినాష్ (బిసిఎన్ ఛానెల్) నియమితులయ్యారు. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి మంగళవారం అవినాష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాల్లో అవినాష్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఇట్టి నియామకం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో యూనియన్ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల



అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు నాగపురి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు పంపిణీ

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25, (ప్రజా జ్యోతి):** హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మూడు దఫాలుగా వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాలుగో సారి ఇస్తున్నామన్నారు. ఏట 25వేల కోట్లకు తగ్గకుండా, వడ్డే లేని రుణాలు ఇస్తూ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన 3 వేల 500 కోట్ల వడ్డీ సొమ్మును ఎగవేసిందన్నారు. 4 విడుతలలో వడ్డీ లేని రుణాలు 14 కోట్లు పంపిణీ చేశామని, 28880 మంది పరకాల నియోజకవర్గం మహిళలలు లబ్ధి పొందారున్నారు. స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్థిరత్వం, మహిళల స్వావలంబనను పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

# 'కిశోర రక్ష' ద్వారా ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్ష

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. బి సాంబశివరావు**



**వరంగల్, నవంబర్ 25(ప్రజాజ్యోతి):** 'కిషోర రక్ష' కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపి వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలకు తగిన పరీక్షలు చికిత్సలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. మంగళవారం జిల్లా పరిధిలోని నెక్కొండ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీపీ పాఠశాలలో నిర్వహిస్తున్న కిశోర రక్ష కార్యక్రమం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్వతగిరిలో నిర్వహిస్తున్న ఆరోగ్యం మహిళ క్లినిక్ ను పర్యవేక్షించి తగిన సూచనలు చేయడం జరిగినది. కిషోర్ రక్ష కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థిని విద్యార్థులను ఆరోగ్య పరీక్షలు చేసి వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలకు తగిన పరీక్షలు చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులలో ఉన్న సమస్యలను గుర్తించి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు తమ శారీరక మానసిక సమస్యలను వైద్య అధికారులకు వివరించి తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు. అనంతరం పర్వతగిరి లో ఆరోగ్య మహిళ క్లినిక్ ను సందర్శించి అక్కడ అందుతున్న సేవల గురించి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ప్రతి స్త్రీ ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య మహిళ క్లినిక్ ల ద్వారా వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడానికి రక్తం నమూనాలను సేకరించి నర్సంపేటలో ఉన్నటువంటి తెలంగాణ హబ్ ద్వారా తగిన పరీక్షలు చేసి వచ్చిన రిపోర్ట్స్ ఆధారంగా చికిత్సలు అందిస్తున్నామని తెలిపినారు. ప్రతి మహిళ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేయాలని వారిని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు నిరంతరము ప్రజల అవసరాల నిమిత్తము ఆరోగ్య సేవలు అందించాలని, ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించడం జరిగినది. విధి నిర్వహణలో తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్లక్ష్యం చేస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారులు, సీసీ నాగరాజు, సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇందిరమ్మ చీరల పంపిణీ

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్కం అశోక్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల లోని బేగ్లూరు గ్రామంలో ఇంటింటా ఇందిరమ్మ చీరల పంపిణి కట్క%శీ% అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బెగ్లూర్ గ్రామంలో అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాణి బాయి, ఓబీసీ మండల అధ్యక్షుడు పొలు మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాజయ్య,బుర్రి శివరాజు, చల్లూరి సాధనందం, దోమల రాజేష్, కారు లక్ష్మి తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మహిళ సంఘాల రుణాలు మహిళలకు ఆర్థిక భరోసా

**- ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ సగటు మహిళ ఆత్మగౌరవం**

**- ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని,రుణాలను సద్వినియోగించుకొని మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల 26 లక్షల 76 వేల వడ్డీ లేని రుణాల చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రారంభించి అంగరంగ వైభవంగా అమలు పరచడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని సగటు మహిళల ఆత్మ గౌరవంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక గ్రూపు సభ్యులకు రూ.20 లక్షల రుణాన్ని అందించి వారిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు.సగటు మహిళ అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,నిత్య అవసరాలకు అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వారందరినీ దృష్టిలో ఉంచు కొని ప్రభుత్వం మహిళలపై అత్యంత నమ్మకంతో ఎలాంటి తనఖా లేకుండా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.మహిళా సంఘాలకు 2025 -26 ఖరీఫ్ సీజన్ లో 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని వాటి ద్వారా 21,364 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేవారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే దృష్ట్యా ప్రభుత్వం పెట్టుబడి సహాయం ద్వారా జిల్లాలో 1300మందికి ఒక్కొక్కరికి లక్షరూపాయలు తక్షణమే అందించగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించు కున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా,2900 ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయిందని,600 గృహాలు స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి అయ్యాయని త్వరలోనే గ్రామీణప్రాంతంలో ఉండే నిరుపేద మహిళలు సొంతింటి కలను నెరవేర్చుకోబోతున్నారని అన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆర్థిక వ్యవస్థ మెరుగు పడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక మంత్రి సీతక్క,ఇతర మంత్రులు అహర్నిశలు శ్రమిస్తున్నారని,అభివృద్ధిలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ములుగు కేంద్రంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని అన్నారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళలందరిని సొంత ఆడ బిడ్డలుగా భావిస్తున్నారని, మహిళల కష్టాలను అర్థం చేసుకొని మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నారని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ శ్రీనివాసరావు,ఎల్డీఎం జయ ప్రకాష్,ఏపిడి శ్రీనివాస్,జిల్లా సమాఖ్య,మండల సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**ప్రభుత్వం తీరుపై జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఫైర్**

**గొర్రెల పెంపక దారుల సహకార సంఘాలు ఎన్నికలు నిర్వహించాలి**

**రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు వెంటనే జమ చేయాలి**



**చెన్నారావుపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం జిఎంపిఎస్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిగిన కమిటీ సమావేశానికి పశుసంవర్ధక శాఖ జిల్లా అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిఎంపిఎస్ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ... గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల ఎన్నికల నిర్వహణలో అలాగే సంక్షేమ హామీల అమలులో ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం వహిస్తుందని పరికి మధుకర్ తీవ్రంగా మండిపడ్డారు. గత 15 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా గొల్ల కురుమలను అన్యాయానికి గురి చేస్తున్నారని ఇది సహకార స్ఫూర్తికే విరుద్ధమని ఆయన విమర్శించారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడమే లేదన్నారు. చెప్పిన మాట ప్రకారం లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు ఎప్పుడు జమ చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని నిలదీశారు. అలాగే ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పశు వైద్యశాలలో మందుల కొరత తీవ్రంగా ఉందని వృత్తిదారులు తమ మూగజీవాలను కాపాడుకోవడానికి అధిక ధరలతో కూడుకున్న ప్రైవేట్ వైద్యంపై ఆధార పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సరిపడ మందులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారి సంక్షేమాన్ని విస్మరిస్తే ఆ ఆగ్రహ జ్వాలలకు ప్రభుత్వం గురికాక తప్పదని మధుకర్ గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీమల బిక్షపతి, గడ్డి రవి, బోళ్ల చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు జక్కరవి, బోళ్ళ భూపాల్, బుడుగుండ కుమార్, పులిపాటి శ్రీనివాస్, బోయిని నాగరాజు, కోరే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ చిందు యక్షగాన కళాకారుడు మృతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల నారాయణపూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజ సుందర్ మృతి చెందారు. ఈయన గత 40 ఏండ్ల నుండి చిందు యక్షగాన కళారంగం లో ప్రావీణ్యం పొంది తాత తండ్రుల నుండి నాటకాలు యక్షగానాలు వేయటంలో ప్రసిద్ధి తన కలను గుర్తించి ఉమ్మడి భూపాలపల్లి జిల్లాలో జిల్లా ఉత్తమ కళాకారుడిగా రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అవార్డు సన్మానం పొందారు.గడ్డం రాజేందర్ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.గతంలో రేడియో టివిలలో అనేక ప్రదర్శనలు ఇచ్చారు.జన్మ భూమి మూఢనమ్మకాలపై ఎయిడ్స్ అవగాహనపై పచ్చ దనం పరిశుభ్రతపై మా ఊరు మాచెరువు కార్యక్రమాలలో అనేక ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో కార్యక్రమాలను ఇచ్చారు.వీరికి తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ నుండి రూ.10 లక్షల రూపాయలను ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని చిందుహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు కోరారు.వీరి మృతి యక్షగానం కు తీరనిలోటని జాతి బిడ్డను కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాజుసుందర్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో చిందుహక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు గజ వెల్లి గణపతి,ప్రధానకార్యదర్శి గణేష్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డం హరి బాబు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి తిరుపతి,రాష్ట్ర అధికార ప్రతి నిధి రమేష్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, ములుగు జిల్లా అధ్యక్షుడు చిరంజీవి,భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పున్నంచందర్, శరత్,శ్రీనివాస్,నరహరి, శ్రీహరి,సింహాద్రి,తిలక్ తదితరులు నివాళులు అర్పించారు.

## ఆడపడుచులందరికి ఇందిరమ్మ చీర - సారెలు అందజేత

**వెంకటాపూర్ నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో మంత్రి సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు జిల్లా ప్రధానకార్యదర్శి మిల్కూరి ఐలయ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సోదరీమణులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఆడపడుచులందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎంతో మంది పేద బడుగు బలహీన వర్గాలకు తోడుగా నిలుస్తూ, ప్రతి ఒక్క ఆడబిడ్డకు సొంత ఇంటి ఆడబిడ్డలా చీర- సారెలు పంపిణీ చేసి ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం నింపుతున్నందుకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చేన్నోజు శీను,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి,సీనియర్ నాయకులు, కొంపల్లి రాజిరెడ్డి,నల్ల కోటి, చీకుర్తి రమేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ చీరల పంపిణి

**కాళేశ్వరం. నవంబర్ 25.ప్రజాజ్యోతి:** మహాదేవపూర్ మండలంలోని పలుగుల కుంట్లం గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలల్లోని మహిళలకు 350 ఇందిరమ్మ చీరలకు గాను మంగళవారం నాడు 250మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు గ్రామ కార్యదర్శి అంగోతు సమ్మయ్య నాయక్ తెలిపారు. ఈ చీరలు మహిళా సంఘాలు, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వెలుగు సిసి శశి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానేం మహేష్,మాజీ సర్పంచ్ ఒద్దు చంద్రయ్య, వి ఓ సుగుణ. మహిళా సంఘాల సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం



**వర్ధన్నపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట మండలం కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పర్వతగిరి,వర్ధన్నపేట, ఐనవోలు మరియు హాసన్ పర్తి మండలాలకు చెందిన మహిళ సంఘాలకు ఇందిరమ్మ స్వయం సహాయక వడ్డీలేని రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుమహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు.అదేవిధంగా మొన్న మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,మహిళలను ఆర్థికంగా నిలబెట్టడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ, వాటికి వడ్డీ భారం లేకుండా ప్రభుత్వం తరపునే వడ్డీలను చెల్లించడం కొనసాగుతోందని తెలిపారు. తాజాగా రూ.304 కోట్ల వడ్డీలను చెల్లించినట్టు పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు గ్రామీణ సంఘాలకు రూ. 1,118 కోట్ల వడ్డీ రహిత రుణాలు చేరాయన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల ఆర్థిక భద్రత కోసం వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తూ, వారి అభివృద్ధికి దారితీసే పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. మహిళలపై వడ్డీల భారం లేకుండా ప్రభుత్వమే వాటిని భరిస్తోందని, మహిళల సాధికారతను శాశ్వతంగా నిలబెట్టే విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.గత ప్రభుత్వం మహిళా సంఘాలకు చెల్లించాల్సిన రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందని, స్వయం సహాయక మహిళలు కష్టపడి పొదుపుగా పెట్టుకున్న అభయహస్తం నిధులను కూడా కాజేసిందని గుర్తు చేశారు. మహిళల కష్టాన్ని దోచుకున్న బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కే లేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు నిధులను పారదర్శకంగా, సకాలంలో అందిస్తూ వారి ఆర్థిక శక్తిని మరింతగా పెంచే దిశగా కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఉప్పరపల్లి క్రాస్ వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, రెండు సంవత్సరాల్లో ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతం మెడికల్ హబ్ గా ఉండబోతుందని, ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఐనవోలు, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుతాయన్నారు. గత ప్రభుత్వంలో నామమాత్రంగా శిలాఫలకాలు వేసారే తప్ప పనులు చేయలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఆసుపత్రి నిర్మాణ శాంక్షన్ తీసుకువచ్చానని చెప్పారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుయిందని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని, నియోజకవర్గంలోని విద్యార్థులు, యువత కోసం స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి ఖర్చుల పాలు కాకూడదని, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి నాణ్యమైన వైద్యం చేయించుకోవాలని, నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అధికంగా తీసుకువస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్, కొంతమంది నేతలు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని, అధికారం పోయిన కేటీఆర్ కు అహంకారం తగ్గలేదన్నారు. కేటీఆర్, హరీష్ రావులు చేసిన అక్రమాలపై వారి ఇంటి ఆడబిడ్డ కవితనే స్వయంగా ప్రశ్నిస్తుందన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, మా అమ్మ నన్ను అనునిత్యం చదువుకో అని ప్రోత్సహించేవారని, మా అమ్మ ప్రోత్సాహం వల్లనే ఇప్పుడు నేను మీ అందరి మధ్య ఉన్నానని, మహిళ తలుచుకుంటే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబం బాగుంటే గ్రామం బాగుంటుందని, గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుందని, మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని అన్నారు. మామునూరు ఎయిర్పోర్టు ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ప్రజా ప్రతినిధులుగా రాణించాలని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. స్వయంగా తమ ఇంటి ఆడబిడ్డనే పట్టించుకోని వారు మహిళల గురించి మాట్లాడుతున్నారని, ఉద్యోగాలు మేమే ఇచ్చామని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, ఇంటికి ఉద్యోగం ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని, కాళేశ్వరం ప్రాజెక్టును కడితే అది కూలేశ్వరం అయ్యిందని, పదేళ్లు మీరు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. మేము నాయకులం కాదు ప్రజా సేవకులుగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నామని, ప్రజా ప్రభుత్వానికి మహిళల ఆశీర్వాదం ఉండాలని, గ్రామాలలో చదువుకున్న మహిళలు రాజకీయాల్లోకి వచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఓరుగల్లు నారి శక్తికి ప్రతి కాని, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు మహిళలే అని, వరంగల్ ఎంపీ, మేయర్ పదవుల్లో కూడా మహిళలే రాణిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, డి ఆర్ డి ఎ పిడి రాంరెడ్డి, సంబంధిత అధికారులు,మహిళ సంఘం సభ్యులు,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 28న జిల్లా స్థాయి యోగా పోటీలు

- రంగశాయిపేట లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో నిర్వహణ
- జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శేర్ల అనిల్ కుమార్, చిట్యాల సోమ్రాజ్



**వరంగల్ సిటీ, నవంబర్ 25(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా స్థాయి యోగా పోటీలు ఈ నెల 28న నగరంలోని రంగశాయిపేటలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శేర్ల అనిల్ కుమార్, చిట్యాల సోమ్రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోటీలు సబ్ జూనియర్, సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఎల్డర్ బెటర్ విభాగాలలో నిర్వహించబడునని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొను యోగా క్రీడాకారులు లిటిల్ ఫ్లవర్ పాఠశాల కార్యాలయంలో గాని, ఫోన్. నం 9912355708, 8790099909 లలో సంప్రదించాలని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను 29,30 తేదీలలో అరోరా పీజీ కాలేజ్, హైదరాబాదులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని అధ్యక్షులు శేర్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ మరియు షీల్డ్ లను బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**చెన్నారావుపేట నవంబర్ 25 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం బోడా మాణిక్యం తండా లో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు భూక్య నర్సు నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కార్యదర్శి మోహన్ నాయక్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు చీరల పంపిణీ చేశారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రంలోని మహిళలను గౌరవించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేస్తున్నామని ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు వడ్డీ లేని రుణాలు అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహణ మహిళా శక్తి క్యాంటీన్ లు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పేదలకు తెల్ల రేషన్ కార్డులు సన్న బియ్యం ఇందిరమ్మ ఇళ్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మడి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నాయక్ ధంజా నాయక్ సుమన్ నాయక్ వెంకట్ రవీందర్ రాజు మరియు సంఘం అధ్యక్షురాలు మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 25):** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్స్ లో నియోజకవర్గ పరిధిలోని మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలకుగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాలు వడ్డీ రాయితీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళ క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని వివో సంఘాలకు అప్పగిస్తే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేస్తామని దాని ద్వారా మహిళలకు ఆదాయం సమకూరుతుందన్నారు. నేడు ఆడబిడ్డలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు వస్తున్నాయని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ఆసరాగా చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 58 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, 4 లక్షల 70 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి నూనె తీసే పరిశ్రమ అలాగే పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. దున్నుకునే రైతులకు భూమి హక్కులు కల్పించేందుకు భూ భారతి చట్టం తీసుకువచ్చామన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకాన్ని అమలు చేశారని అలాంటి ఉక్కు మహిళ ఇందిరమ్మను స్ఫూర్తితో తీసుకొని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ధనవంతులు తినే సన్న బియ్యం నేడు పేదోళ్లు తింటున్నారని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా 4 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మరో యాదాద్రి టెంపుల్ గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. బుగులోని దేవాలయం అభివృద్ధికి 6 కోట్ల రూపాయల మంజూరు చేసినట్లు తెలిపారు. 660 కోట్ల రూపాయలతో భోపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు 4 వరసల రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. 52 కోట్లతో రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 6107 మహిళా సంఘాల సభ్యులకు 3.20 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇది చాలా మంచి కార్యక్రమమని మహిళలు అవగాహన కలిగి ఉండి అభివృద్ధి సాధించాలని సూచించారు. అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు ద్వారా 12 కోట్ల రూపాయలు పనులు పాఠశాలల్లో నిర్వహించామని తెలిపారు. ఇందిరా మహిళల శక్తి క్యాంటీన్లు, మహిళలకు కుట్టు మిషన్లు, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, ఆర్టిసి బస్సులు, పెట్రోల్ బంకులు, విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టిస్తున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అన్ని వేళల కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మహిళలు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆయన సూచించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, డిసిసిబి చైర్మన్ నరసింహారావు, జిల్లా, మండల సమాఖ్యల చైర్మన్లు, కార్యదర్శులు, డిపిఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర రక్ష విద్యార్థులకు విస్తృతంగా వైద్య పరీక్షలు

**మేడపల్లి వైద్య అధికారి డాక్టర్ జ్యోతి**




**నల్లబెల్లి/ నవంబర్ 25( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలల్లో కిశోర రక్ష కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా జరిగింది. ఎంపీపీస్ ఎస్సీ కాలనీ, ఎంపీపీస్ నారక్కపేట, జెడ్ పి హెచ్ ఎస్. నారక్కపేట, ఎంయుపిఎస్ గుండ్లపహాడ్ పాఠశాలల్లో మొత్తం 134 మంది పిల్లలు ఉండగా ఈరోజు నిర్వహించిన వైద్య పరీక్షలకు 77 మంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి నేతృత్వంలోని వైద్య బృందం పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్ నిర్వహించారు. రక్తహీనత, దృష్టి లోపాలు, పోషకాహార స్థితి, సాధారణ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులందరికీ సమగ్ర చెకప్‌లు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్లు కనకలక్ష్మి, రాజు, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్లు రవి, నాగేశ్వర్‌రావు, ఏఎన్ఎం సుమలత, ఆశా వర్కర్లు అందరూ కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరీక్షల అనంతరం అవసరమైన చోట తక్షణ సూచనలు, సలహాలు అందించారు. పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయుల సహకారంతో సాగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై మరింత అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారక్కపేటలో జరిగిన ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

# పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్




**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 25):** మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించి, విద్యార్థులు బావున్నారా ఏ సబ్జెక్టులు చదువుతున్నారు ఉదయం నుండి ఏమేమి చదివారు రాగి జావ తాగారా అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని 47 మంది మాత్రమే ఉండడంపై ఉపాధ్యాయులను కారణాలు అడిగి తెలుసుకుని, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గ్రంథాలయం నిర్వహించాలని విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాల కృష్ణ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది వృద్దులు వికలాంగులకు ట్రై సైకిళ్ళు , వీల్ చైర్లు పంపిణీ

**పర్వాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి నవంబర్25 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మంగళవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది వికలాంగులు, వృద్దులకు బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, వీల్ చైర్ పంపిణి చేయడం జరిగిందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరుపాటి ఆధ్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలోమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభగ్యులు అయిన 50 మంది వికలాంగులు, వృద్దులు లకు బ్యాటరీ సైకిల్ లు, ట్రై సైకిల్ లు, వీల్ చైర్ లను పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని లబ్ధిదారులకు పంపనీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి :** చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే లక్ష్యంతో హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఐనవోలు మండల పరిధిలోని ఎస్సీ కార్పొరేషన్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. లబ్దిదారులైన ఆకులపెల్లి బిక్షపతి, బుంగ రాజశేఖర్, కంజర్ల మల్లయ్యలకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఒక్కొక్కరికి 50 వేల చొప్పున 1,50,000 రూపాయలు చెక్కులను అందజేస్తూ, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివి. యువకులు, పేదవర్గాలు స్వయం ఉపాధి ద్వారా ఎదగాలి. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవాలి. ప్రతి లబ్దిదారుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని అన్నారు. అలాగే భవిష్యత్తులో మరింత మందికి ప్రయోజనం చేకూరేలా పథకాలను గ్రామస్థాయిలో విస్తరించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలెపల్లి బుచ్చిరెడ్డి, కట్కూరి స్వామి, ఎంపీవో రఘుపతి రెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 25):** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మండలంలో పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఏరియా ఆఫీసర్ యాప్‌లో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పొన్నాల లక్ష్మీ వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలు పెంపకం పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మొక్కల సంరక్షణ, పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం పొన్నాల లక్ష్మీ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన 70 కొబ్బరి మొక్కల పెంపకాన్ని పరిశీలించి, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయం, రక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణకు ప్రతి నెల 900 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఏపీఓ సునీత, టీసీ రాము, టిఏ తదితరులు పాల్గొన్నారు.

# జఫర్ గడ్ మండల పరిధి లోని బెల్టు షాపులను అరి కట్టాలి

**ఊరి లోపలనే మద్యం దుకాణాలను నిర్వహించాలి**

**మండల గ్రామ ప్రజల మరియు మద్యం ప్రియులు డిమాండ్**




**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 25:** జఫర్ గడ్ గ్రామ మరియు మండలమద్యం ప్రియుల కోరిక మరియు డిమాండ్ మేరకు కొత్తగా ఏర్పాటు చేసే మద్యం దుకాణాలను ఊరి లోపల ఏర్పాటు చేసి నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేసి ఫ్లెక్సీ లో వారి డిమాండ్ లను తెలుపుతూ గాంధీ సెంటర్ లో నినాదాలు చేశారు. మద్యం దుకాణం లను మండల కేంద్రం లోనే నిర్వహించాలి, నల్ల బండ వద్ద ఉండడం మద్యం ప్రియులకు ఇబ్బందులు, బెల్టు షాపుల్లో మద్యం ను అధిక రేట్ల తో అమ్ముతున్నారు కావున ఆర్థికంగా నష్ట పోతున్న మద్యం ప్రియులు వెంటనే బెల్ట్ షాపులను అరికట్టి తక్షణ చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు, జనాలు మండలం లోపలికి రాకపోవడం తో చిరు వ్యాపారులు, దుకాణాదారుల విల విల, ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణం నకు వెళ్ళుటకు వృద్ధులకు తప్పని ఇబ్బందులు, మద్యం దుకాణానికి వెళ్లి వస్తున్న క్రమంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోయే మద్యం దుకాణా దారులు జఫర్ గడ్ టౌన్ లో నిర్వహించాలని గ్రామస్తులు అందరూ కలసి ఒక అగ్రిమెంట్ కాగితం రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మంచాల ఎల్లయ్య, అన్నేబోయిన బిక్షపతి, కుల్ల మోహన్ రావు, చింతల రాజు, పట్టపూరి దాసు జ్యోతి యాకయ్య, సింగారపు వెంకట్రామనర్సయ్య బొడ్డు నరేందర్, నంచర్ల యాదగిరి, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ అరవింద ఉన్నత పాఠశాలలో మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించగా పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ.. నిత్యజీవితం లో భగవద్గీత ఎంతో ఉపయోగపడుతుందని, పిల్లలు ఇప్పటినుండే భగవద్గీతలోని శ్లోకాలను మొత్తం కంఠస్థం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ అరవింద పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అక్కల సతీష్ మాట్లాడుతూ.. టిటిడి వారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషమని, అందులో శ్రీ అరవింద పాఠశాలను ఎంచుకోవడం మేము ఎంతో పుణ్యం చేసుకున్నామని టిటిడిని కొనియాడారు. జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సాయి ప్రణవ్ ములుగు, రెండవ బహుమతి ఎస్. నవనీత్ ములుగు, మూడవ బహుమతి బి.అనన్య ములుగు, సీనియర్ విభాగంలో మొదటి బహుమతి ఏ.శ్రీకరం, రెండవ బహుమతి వి.శృత కీర్తన, మూడవ బహుమతి పైడిమల్ల నితిన్ గౌడ్ లు బహుమతులు పొందారని రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు.

# సైన్స్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏ ఎం ఓ) పింగిలి విజయపాల్ రెడ్డి**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 25):** సైన్స్ ల్యాబ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పింగిలి విజయపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బయోసైన్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో సైన్స్ విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం కేటాయించిన సైన్స్ ల్యాబ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సైన్స్ ల్యాబ్‌లు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, అన్వేషణా తత్వం పెంపొందించడానికి కీలకమని, ప్రతి పాఠశాలలో ల్యాబ్ పరికరాలు సక్రమంగా ఉపయోగపడే విధంగా ల్యాబ్ నిర్వహణ రికార్డులు క్రమానుగతంగా నిర్వహించాలని, ఉపాధ్యాయులు ప్రయోగాలను బోధనలో భాగంగా తప్పనిసరిగా వినియోగించాలని పేర్కొన్నారు. ల్యాబ్ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, విద్యార్థుల ప్రాయోగిక నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. సైన్స్ విద్య నాణ్యతను పెంచడంలో ల్యాబ్‌ల సక్రమ వినియోగం కీలకమైందని, దీనిపై ప్రతి పాఠశాల కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎస్ఏ- 1 ఫలితాలు, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఐఎఫ్పి ప్యానెల్ ఉపయోగం, పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్-2024, న్యాస్ తదితర అంశాలపై విశ్లేషణ చేశారు. ఈ సమావేశానికి ఆర్పీలుగా సునీల్, సంపత్, శ్రీకాంత్ వ్యవహరించారు.



# కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలి

**-డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలి-గేట్ మీటింగ్ లో రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్25:**



కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా క్రమ బద్ధీకరించాలని గేట్ మీటింగ్ లో రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి అన్నారు. కేటీపిపి చెల్పూర్ లో మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నిర్వహించగా రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను గత ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరిస్తామని చెప్పి విద్యుత్ సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కాంట్రాక్ట్ కార్మికులకు రెట్లు రెగ్యులరైజేషన్ చేయకుండా కొత్తగా స్టాండింగ్ ఆర్డర్స్ 1947 యాక్ట్ ప్రకారం ఏపీఎస్ ఈబీ రూల్స్ వర్తింప చేయకుండా ఇండస్ట్రీ ఆక్ట్ ప్రకారంగా ఆర్టిజన్ గా నామకరణం చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ చట్టాన్ని కార్మికులందరూ వ్యతిరేకిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్ కార్మికులందరినీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేయడం జరిగిందని ఇప్పుడున్న ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని కార్మికులందరికీ ఏపీ ఎస్సీబీ రూల్స్ సర్వీస్ తో కూడిన కన్వర్షన్ విద్యారతను బట్టి కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పడం జరిగిందని ఈ విషయాన్ని పలుమార్లు ప్రభుత్వానికి యాజమాన్యానికి ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందని అయినప్పటికీ స్పందించడం లేదని ఎలక్ట్రిసిటీ సంస్థలో ఉన్న అన్ని సంఘాల ఆర్టిజన్ కార్మికులు అందరూ ఒక తాటి పైకి వచ్చి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకత్వం కన్వీనర్ సాయిల్ చంద్రారెడ్డి కో చైర్మన్ శ్రీధర్ గౌడ్ కో కన్వీనర్ చందర్ సింగ్ ఠాగూర్ జెన్ కో చైర్మన్ జక్కుల రమేష్ కన్వీనర్ సిలివేరు మల్లయ్య కో కన్వీనర్ టి రమేష్ జాయింట్ సెక్రెటరీ సురేష్ ప్రణయ్, శంకర్, కృష్ణ, ఎన్ పిడీసీఎల్ కరీంనగర్ డివిజన్ నాయకులు ఏ రవీందర్ ఇతర కార్మిక సంఘాల ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ. కోటితో శంకుస్థాపన**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్25 :**



కాకతీయుల కాలం నాటి మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన గణపసముద్రం సరస్సు కట్టపై ఉన్న దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో రూ కోటితో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపురం మండల కేంద్రాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఇప్పటికే కట్టపై సిసి రోడ్డు నిర్మాణం కాటేజీల పనులు కొనసాగుతున్నాయని అదేవిధంగా కోటగుళ్ళు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఎంతో మహిమగల దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు,సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, కట్కూరి శ్రీనివాస్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మోటపోతుల శివశంకర్ గౌడ్,వడ్లకొండ నారాయణ గౌడ్,విడిదినేని అశోక్,చోటే మియా,సుంకరి సుధాకర్ రెడ్డి, బత్తిని శివశంకర్ గౌడ్, ఓరుగంటి కృష్ణ గౌడ్ దూడపాక దుర్గయ్య,పోశాల మహేష్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల కోసం పిల్లి సుధాకర్ పిలుపుకు స్పందించిన జనగాం మాల యువత ఢిల్లీ బాట

**తరిగొప్పుల నవంబర్ 25 ప్రజాజ్యోతి :**




శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన రోస్టర్ జీవో నం.99, జీవో నం.29లను తక్షణమే పునఃసమీక్షించాలని కోరుతూ, ఈ నెల 26న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న రాజ్యాంగ హక్కుల సాధన కోసం జనగాం జిల్లా నుండి ఢిల్లీ బయల్దేరిన మాల యువకులు మంచినీళ్ల హరి ప్రసాద్, మంచినీళ్ల రాజకుమార్, మంచినీళ్ల రాకేష్, మంచినీళ్ల గిరిధర్ బయల్దేరడం జరిగింది.యువజన నాయకుడు మంచినీళ్ల హరిప్రసాద్ మాట్లాడుతూమన హక్కుల కోసం, మన వర్గం న్యాయం కోసం ఢిల్లీకి అడుగుపెడుతున్నాం. శాస్త్రీయ దార్శనికత లేకుండా చేసిన వర్గీకరణలను రద్దు చేయడం మా ప్రధాన డిమాండ్. రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కుల కోసం పోరాడటం మా బాధ్యత. మాల యువత ఏకతాటిపైకి వస్తే ఎవరూ మా హక్కులను దోచుకోలేరు. ఢిల్లీలో మా గళం బలంగా వినిపించాలి" అని ఆయన తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటించాలి

**సెంటర్లలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి**

**జిల్లా కలెక్టర్ సత్య శారద**



**వర్దన్నపేట, నవంబర్ 25 ప్రజా జ్యోతి :,**

ఇల్లంద లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు. ఈ సందర్శనలో ధాన్యం సేకరణ ప్రగతి, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, తూకం యంత్రాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, చెల్లింపు విధానాలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శారద మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో పారదర్శకతను కచ్చితంగా పాటించాలని తెలిపారు.ధాన్యం రవాణాను వేగవంతం చేసి నిల్వ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తదుపరి, రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారు కేంద్రంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీఎస్ ఓ కిష్టయ్య, డిఎం సీఎస్ సంధ్యారాణి వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంద గ్రామ చెరువు కట్ట క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి:**

వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామ చెరువు కట్ట బుంగ పడిన విషయంపై వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకుని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. పరిస్థితిని జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి టెలిఫోన్ ద్వారా వివరించి, కట్ట మరమ్మత్తు పనులను తక్షణమే ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగినచర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. చెరువు కట్టను శాశ్వతంగా బలపరిచే విధంగా పనులు చేయించే దిశగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామ పెద్దలు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ, ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చెరువు కట్టను పూర్తిగా బలోపేతం చేసి శాశ్వత పరిష్కారం అందిస్తాం అని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు.అనంతరం మార్గమధ్యలో వెళుతూ ఒక వృద్ధ రైతు మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పొలంలో వాటిలను సేకరిస్తుండగా ఆ రైతుతో మాట్లాడి ఆర్థిక సాయం అందిందా లేదా అని అతనితో మాట్లాడి అతనికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మహమ్మద్ చోటే వలీ, డైరెక్టర్ గుంటి కుమారస్వామి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలి

**డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలి**

**గేట్ మీటింగ్ లో రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్25:** కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా క్రమ బద్ధీకరించాలని గేట్ మీటింగ్ లో రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి అన్నారు. కేటీపిపి చెల్పూర్ లో మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నిర్వహించగా రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను గత ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరిస్తామని చెప్పి విద్యుత్ సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కాంట్రాక్ట్ కార్మికులకు రెట్లు రెగ్యులరైజేషన్ చేయకుండా కొత్తగా స్టాండింగ్ ఆర్డర్స్ 1947 యాక్ట్ ప్రకారం ఏపీఎస్ ఈబీ రూల్స్ వర్తింప చేయకుండా ఇండస్ట్రీ ఆక్ట్ ప్రకారంగా ఆర్టిజన్ గా నామకరణం చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ చట్టాన్ని కార్మికులందరూ వ్యతిరేకిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్ కార్మికులందరినీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేయడం జరిగిందని ఇప్పుడున్న ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని కార్మికులందరికీ ఏపీ ఎస్సీబీ రూల్స్ సర్వీస్ తో కూడిన కన్వర్షన్ విద్యారతను బట్టి కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పడం జరిగిందని ఈ విషయాన్ని పలుమార్లు ప్రభుత్వానికి యాజమాన్యానికి ఎన్నోసార్లు విన్నవించడం జరిగిందని అయినప్పటికీ స్పందించడం లేదని ఎలక్ట్రిసిటీ సంస్థలో ఉన్న అన్ని సంఘాల ఆర్టిజన్ కార్మికులు అందరూ ఒక తాటి పైకి వచ్చి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకత్వం కన్వీనర్ సాయిల్ చంద్రారెడ్డి కో చైర్మన్ శ్రీధర్ గౌడ్ కో కన్వీనర్ చందర్ సింగ్ ఠాగూర్ జెన్ కో చైర్మన్ జక్కుల రమేష్ కన్వీనర్ సిలివేరు మల్లయ్య కో కన్వీనర్ టి రమేష్ జాయింట్ సెక్రెటరీ సురేష్ ప్రణయ్, శంకర్, కృష్ణ, ఎన్ పిడీసీఎల్ కరీంనగర్ డివిజన్ నాయకులు ఏ రవీందర్ ఇతర కార్మిక సంఘాల ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## రజక సహకార సంఘం ఆధ్వర్యంలో వేలం పాటలు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్25:** మండల కేంద్రంలోని రజక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గణపురం మండలంలోని కొత్తపల్లి, బురకాయల గూడెం, పోచమ్మ తల్లి గుడి, వడ్డెర గూడెం, చెంచుగూడెం, ఎస్సీ కాలనీ, లలో రజకులు పనిచేసేందుకు రజక సంఘం పెద్దమనుషులు రజక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు .ఈ వేలంపాటలో కొత్త పల్లె ను 40 వేలకు రాచర్ల తిరుపతి, బుర్ర కాయలగూడాన్ని 16 వేలకు ఏన్నిండ్ల రాజయ్య, పోచమ్మ తల్లి గుడిని 20 వేలకు వైనాల భాస్కర్, వడ్డెర కాలనీ 16 వేలకు పసునూటి రాజు, చెంచు కాలనీ ఐదువేలకు పసునూటి రాజేష్, ఎస్సీ కాలనీ 17వేల కు పసునూటి రాజు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనుషులు వైనాల వెంకటేశ్వర్లు, పసునూటి వెంకన్న, ఏన్నిండ్ల సమ్మయ్య, పసునూటి రాజు, వైనాల భాస్కర్, నేరెళ్ల సారయ్య, సభ్యులు పసునూటి శంకర్, నేరెళ్ల శంకర్, ఏన్నిండ్ల శంకర్, పసునూటి మధు, పసునూటి పరమేష్, రామడుగు నరేష్ ,కుమార్ లు పాల్గొన్నారు.



## జెంషేద్ బెగంపేట-కొత్తపల్లి గోరి మధ్య నూతన వంతెన ప్రారంభం

**గ్రామీణ రవాణా సౌకర్యాలకు కొత్త ఊపిరి - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా శిలాఫలక ఆవిష్కరణ**

**గ్రామీణ రవాణా, వ్యవసాయ రవాణాకు భారీగా లాభం**

**ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేరిన అభివృద్ధి కార్యక్రమం**

**ప్రజాజ్యోతి కొత్తపల్లిగోరి నవంబర్ 25:** జెంషేద్ బెగంపేట%-%కొత్తపల్లిని అనుసంధానిస్తూ ప్రభుత్వ అధ్వర్యంలో నిర్మించిన నూతన రహదారి వంతెనను ప్రాంతీయ ప్రజల మధ్య ఉత్సాహ వాతావరణంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావునేడు అధికారికంగా ప్రారంభించారు.వంతెన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం పూజలు నిర్వహించి ఫితా కట్ చేసి వంతెనను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చిన గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వంతెన నిర్మాణం అనేది రహదారి సౌకర్యం మాత్రమే కాదు, రెండు మండలాల అభివృద్ధి శ్రేణిలో కీలకమైన మౌలిక సదుపాయం.ఈ ప్రాంత రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు అత్యంత సులభంగా రాకపోకలు సాగించేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో దోహదపడుతుంది. ప్రజలు కోరిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం నిరంతరం పని చేస్తోంది అని వివరించారు.రైతుల



పంట రవాణాకు,అంబులెన్స్ సేవలకు,వర్షాకాలంలో రవాణా నిలిచిపోయే సమస్యలకు ఈ వంతెన శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.పలువురు గ్రామస్థులు ఈ వంతెన నిర్మాణం తమ ఏళ్ల తరబడి డిమాండ్‌కు నెరవేరిన ఫలితం అని అభినందనలు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ లు, గ్రామ సర్పంచులు, అధికారుల ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ కలెక్టరేట్ నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతం గా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల నుండి మంగళవారం అదనపు కలెక్టర్, డిపిఓ, డీ.ఎల్.పీ.ఓ లు, ఎం.పీ.డీ.ఓ లు, ఎం.పీ.ఓ లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చు కోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణం లో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు




నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించు కోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**లింగాల గణపురం, నవంబర్, 25 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుందారం క్రాస్ రోడ్ వద్ద లింగాల గణపురం మండల ఎస్సై బండి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగామారపాక అనూప్ కుమార్ తండ్రి కర్ణాకర్ 25సం: డ్రైవర్ , తాటికొండ స్టేషన్ ఘన్పూర్ జనగాం జిల్లా చెందిన అనే వ్యక్తి సోమవారం రోజున మద్యం సేవించి కార్ నడుపుతుండగా కుందారం క్రాస్ రోడ్ వద్ద ఆ వ్యక్తికి




డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చెయ్యగా మద్యం తాగినట్లు తేలగా ఆ వ్యక్తిని కోర్టు కానిస్టేబుల్ నరేష్ కోర్టులో ప్రవేశపెట్టగా గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకటరామ్ నర్సయ్య ఆ వ్యక్తికి 2రోజు జైలు శిక్ష, 2500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# మండల పెన్షన్ దారులకు ఇంటి వద్ద జీవన్ ప్రమాను సర్టిఫికెట్

**-ఇంటింటికి సీనియర్ సిటిజెన్ ల సేవ-ఎండి ఉస్మాన్, రావుల భాస్కరరావు**

**-మండల పెన్షన్ దారుల సంఘం-సంఘం అధ్యక్ష కార్యదర్శులు**

**రాయపర్తి నవంబర్ 25 ప్రజా జ్యోతిః**
రాయపర్తి మండల కేంద్రంలోని మండల పెన్షన్ దారుల సంఘం మరియు సీనియర్ సిటిజన్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటింటికి జీవన్ ప్రమాణ యాప్ ద్వారా లైవ్ సర్టిఫికెట్లను ఆన్లైన్లో నమోదు చేసినట్టు అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఉస్మాన్ ఖాన్ రావుల భాస్కర్ రావుల తెలిపారు ప్రతి సంవత్సరం పింఛను పొందుటకు లైవ్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుంది దీనిలో భాగంగా వృద్ధులైనటువంటి వారు ఎస్ టి ఓ కు చేరుకోలేక పోయేవారు సర్టిఫికెట్ ఇవ్వడంలో జాప్యం జరిగేది పెన్షన్ లో ఇబ్బందులు వచ్చేవి దీని నివారించడం గాను సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతున్నది అని తెలిపారు ఈ సందర్భంగా కొండపల్లి సుగుణమ్మ మల్లెల



శోభారాణి మరుపోదు సోమలక్ష్మి ప్రేమలీల ఆకుల నరేందర్ రావు తదితరుల ఇండ్ల వద్దకే వెళ్లి సేవలందించామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెన్షన్ల సంఘ అధ్యక్ష కార్యదర్శులు మరియు సీనియర్స్ జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి**

**జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్**

**దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ**

**ఏటూర్ నాగారం నవంబర్ 25 ప్రజా జ్యోతి :**
1949నవంబర్26నభారతరాజ్యాంగం ఆమోదించబడిందని, ఇట్టి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివకుమార్. అన్నారు.దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు గంపల శివకుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం ర్యాలీ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మైనార్టీ . ముదిరాజ్.మాల మహానాడు. ఎమ్మార్పీఎస్ .నేతకాని. ఇతర ప్రజా సంఘాల నాయకులు ఎండి ఖలీల్ ఖాన్.చిటమట రఘు. చెన్నూరి బాలరాజు. వావిలాల నరసింహారావు.గంపల శివకుమార్. దుర్గ%శీ% లక్ష్మీకాంత్. కర్నే రమేష్. గద్దల నవీన్ లు మాట్లాడుతూ భారత దేశానికి నవంబర్ 26న రాజ్యాంగ రచన పూర్తి చేసుకొని ఆమోదించబడిందని అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు. చిటమట రఘు. చెన్నూరి బాలరాజు.ఎండి ఖలీల్. వావిలాల నరసింహారావు. గంపల శివకుమార్ .కుక్కల రాములు. ఉమాగాని రమేష్.దుర్గం లక్ష్మీకాంత్ . కర్నే రమేష్ . గద్దల నవీన్. రంజిత్ . నావత్ కిరణ్.ఎజాజ్. వడిదల హనుమంతు. పాగా నాగరాజు. కందుకూరి రతన్ .సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**ఊకల్ పాఠశాల విద్యార్థులకు-టై, షూస్, బెల్ట్ ,టీ షర్టుల పంపిణీ**

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి నవంబర్ 25 ప్రజా జ్యోతిః**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో90 మంది జెడ్ పి ఎస్ ఎస్ మరియు ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం షూస్, టై, బెల్ట్, టీ షర్ట్స్ లను పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులుసురేందర్ రాథోడ్ నాయక్,మాజీ ఎంపీపీ,నాగపూరి రాంబాబు,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కృష్ణ మూర్తి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు బొమ్మినేని సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి,చందు రామ్, ఐత జంపి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్‌గా గంగం

**-భక్తి-సేవా శ్రద్ధలకు గుర్తింపుగా గంగం నర్సింహా రెడ్డి ఎంపిక**



**తరిగొప్పుల నవంబర్ 25 ప్రజాజ్యోతిః** కొమురవెల్లిలోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉత్సవాల నిర్వహణ కోసం ఎండోమెంట్స్ శాఖ తాజాగా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దేవాదాయ శాఖ కమిషనర్ ప్రకటించిన ఈ కమిటీకి ప్రముఖ సామాజిక సేవకుడు, భక్తిగౌరవాలతో నిలిచిన గంగం నర్సింహా రెడ్డి నియమితులవడం ప్రాంతీయ భక్తుల్లో ఆనందాన్ని నింపింది.దేవస్థాన అభివృద్ధి, ప్రజా సేవలను జీవిత ధ్యేయంగా చేసుకున్న గంగం నర్సింహా రెడ్డి గారి నియామకం ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, శ్రద్ధ, భక్తి పరంపరలను బలోపేతం చేస్తుందని ప్రాంతీయులు అభినందిస్తున్నారు. ఆలయానికి సంవత్సరాలుగా అనుసంధానమై సేవలందిస్తూ వచ్చిన ఆయనకు వచ్చిన ఈ అవకాశం, భక్తులకు మరిన్ని సౌకర్యాలు, శ్రేయస్సు అందించడానికి దోహదపడనుంది.కొత్తగా ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ సభ్యులుగాగంగం నర్సింహా రెడ్డి, ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ"శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో నాకు అందిన ఈ బాధ్యతను సంపూర్ణ అంకితభావంతో నిర్వర్తిస్తాను. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు, శివరాత్రి జాతర శోభ పెంచడం నా లక్ష్యం. ఈ నియామకానికి సహకరించిన దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారికి, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి, అలాగే కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.

## పంచాయతీ రిజర్వేషన్ వివరాలు

**మండలంలోని 21 పంచాయతీలకు రిజర్వేషన్లు ప్రకటించిన అధికారులు**

**ఖానాపూర్/నవంబర్ 25:(ప్రజా జ్యోతి):**
ఖానాపూర్మండలంలో 21 గ్రామపంచాయతీల వివరాలు అధికారులు




ప్రకటించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో 6 ఎస్టి(మహిళ/పురుషులు), 6 (మహిళ), 3 జనరల్(మహిళ/పురుషులు), 3 జనరల్ (మహిళ), 1 బీసీ (మహిళ/పురుషులు), 1 బీసీ (మహిళ), 1 ఎస్సీ (మహిళ/పురుషులు) గా అధికారులు రిజర్వేషన్ ఖరారు చేశారు. మూడు విడుదలగా మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీలకు మూడు విడుతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కాగా, నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. సుమారు రెండు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఆశావాహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## చీరల పంపిణి లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్25:**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మంగళవారం ఉదయం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్ వారి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య హాజరైన భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్, ఇంజపెల్లి శ్రీనివాస్, పల్లెబోయిన కృష్ణంరాజు,బేక్కం స్వామి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

**టీబీ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**హనుమకొండ నవంబర్ 25(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ న్యూ శాయంపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ నమోదు, ఫార్మసీ, ఆరోగ్య మహిళా రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత జనాభా ఉంటుంది, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారు, స్క్రీనింగ్ ఎంత మందికి చేశారు, ఇంకా ఎంత మందికి చేయించాల్సి ఉంది, ఎక్స్ రే పరీక్షలు, శాంపిల్స్ ఎంత మందికి చేయించారు, టెస్టు లు చేస్తున్నారా అని కలెక్టర్ అడుగగా వాటి వైద్యులు, సిబ్బంది వివరాలను తెలియజేశారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, స్టోర్ రూమ్, థియేటర్, ఫిమేల్ వార్డు, ఫార్మసీ గదులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో భవనం పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఎలా నిర్వహిస్తున్నారనే వివరాలు వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ టీబీ నియంత్రణకు వైద్యులు, సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టెస్టు లు, ఇతర పరీక్షలను నిర్వహించి వారికి సరైన మందులు, పౌష్టిక ఆహారం, ఆరోగ్య జాగ్రత్తలు పాటించి కోలుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా వైద్య సేవల నిమిత్తం అక్కడికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడి వైద్య సదుపాయాలు ఎలా ఉంటున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యులుసిబ్బందిఅందుబాటులోఉండివైద్యసేవలందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, న్యూ శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారిపై 3 డి రేడియం ఏర్పాటు




**శాయంపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని కొత్తగట్టు సింగారం క్రాస్ రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతుండడంతో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పరకాల ఏసీపీ సతీష్ బాబు రాత్రి వేళల్లో వాహనదారులకు కన్పించే విధంగా 3 డి రేడియం తో ఏర్పాటు చేసిన పోలీసు వాహనం, పోలీస్ స్టిక్కర్ కటౌట్స్ తో కొత్తగట్టు సింగారం గ్రామ క్రాస్ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**-ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో**



**ఎల్కతుర్తి నవంబర్ 25 (ప్రజా జ్యోతి) :** సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తుందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అందించిన చీరలకంటే కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు నాణ్యతగా ఉన్నాయని మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. చీరలను ప్రతి మహిళకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్, ఏఎంసి కమిటీ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, గొడిశాల వినయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్, శనిగరపు వెంకటేష్, శనిగరపు స్వరూప, హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ, సాయి పవన్, ఐకెపి గ్రామైక్య సంఘాల అధ్యక్షులు మరియు సిఎలు కొమ్మిడి కవిత, పాములపర్తి రత్నకుమారి, బోనగిరి రమ, ఎలకంటి అరుణ, అల్లి శైలజ, గడ్డం కోమలత, కోరే కల్పన, పైడిపల్లి సుమలత, అంబాల నవ్య, బొంకూరి వాణిశ్రీ, అన్నపూర్ణ, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**-బోనపల్లి రఘుపతి రెడ్డి,**



**శాయంపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి:** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినం సమావేశంన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్యాపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని గృహహింస లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని మహిళలకు రక్షణ లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీటన్నిటిని అరికట్టే ప్రయత్నంలో భాగంగా 1999 డిసెంబర్ 17వ ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానం చేసి నవంబర్ 25న అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినాన్ని స్త్రీల హక్కుల పరిరక్షణకై ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.మహిళలు పురుషులతో సమానంగా గౌరవింపబడాలని స్త్రీల అభ్యున్నతికి ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు మేధావులు మహిళల పక్షాన నిలువాలని అయన అన్నారు.స్త్రీలు ఎక్కడ గౌరవింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. ప్రజ్వల్ సంస్థ మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుతుందని మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ఇంచార్జి మేనేజర్ భానుమతి, వైద్యుల ఆదిరెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లేశం, మోరే రాజయ్య, మోరే శ్రీను,కోసరి కట్టయ్య, సందీప్ రెడ్డి,జెండర్ కమిటీ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, రమ్య,పావని, మోరే పావని, రాజేశ్వరి,రజిత, మమత, మంజుల, ఉమ, సరోజన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను దెబ్బతీసే నాలుగు లేబర్ చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**ఐ ఎన్ టి యు సి, మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్**



**శాయంపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి :** కార్మికులను దెబ్బతీసే నాలుగు లేబర్ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మారేపల్లి రాజేందర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి గవర్నమెంట్ ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు కార్మికులు నా నా కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.బిజెపి గవర్నమెంట్ నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి పెద్ద పెద్ద కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులు గతంలో 8 గంటలు మాత్రమే పనిచేసేవారు. ఇప్పుడు ఈ చట్టాల ద్వారా 12 గంటలు పనిచేయవలసి వస్తుందన్నారు. యాజమాన్యానికి నచ్చితే పని చేయించుకుంటారు, నచ్చకపోతే వారిని తీసేస్తారు. యాజమాన్యానికి స్వేచ్ఛను కలిగించిన నరేంద్రమోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే కార్మికులందరూ ఏకమై కేంద్రప్రభుత్వానికి బుద్ధి చెప్పవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# గ్యాస్ సిలిండర్ పేలి కరెంటు షార్ట్ సర్క్యూట్

**చిర్ర రాజయ్య గౌడ్ కుటుంబం నిరాశ్రయులు**

**వల్లభాపూర్ గ్రామంలో ఘోర అగ్ని ప్రమాదం భారీ ఆస్తి నష్టం..?**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్**





**ఎల్కతుర్తి నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన చిర్ర రాజయ్య గౌడ్( 60) తండ్రి మొగిలి నివాస గృహంలో మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో పాటు కరెంటు షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో మంటలు అకస్మాత్తుగా చెలరేగాయి క్షణాల్లోనే మంటలు ఇంటి అంతట వ్యాపించి గృహం పూర్తిగా దగ్ధమైంది అదృష్టవషత్తు ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణనష్టం తప్పింది. అయితే ఆస్తి పరంగా మాత్రం భారీ నష్టం సంభవించింది ఇంట్లో ఉన్న గృహ సామాగ్రి ధాన్యం బట్టలు డబ్బు అవసరమైన అన్ని వస్తువులు పొగలు కక్కుతూ బూడిదైపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా భారీగా మంటలు చెలరేగడంతో తొందరగా అదుపులోకి రాలేదు. చాలా సేపు శ్రమపడి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు అయినప్పటికీ పూర్తిగా ఇల్లు దగ్ధమైపోయింది. విషయం తెలుసుకున్న మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు మనో ధైర్యాన్ని నింపాడు కచ్చితంగా ఈ విషాద సంఘటనను బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్తాను బాధితులకు న్యాయం జరిగే విధంగా వారికి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చి నిత్యవసర వంట సరుకులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో వల్బాపూర్ మాజీ సర్పంచ్ అంబాల ప్రతాప్, ఆడెపు శ్రీ వర్ధన్, కోడెం రమేష్, పోతురెడ్డి బాబు, ఉడుత సూర్యనారాయణ, చేరాల రంజిత్, దాసరి సాయి తేజ, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపిని గెలిపించాలి

**డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ఎన్నికల సమావేశం వజ్ర గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల కన్వీనర్ బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు, సీనియర్ నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గురుజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్ ,దేవునూరి మేఘనాథ్, వీసం రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనలో గ్రామాలు, పట్టణాలు, స్థానిక సంస్థలు అభివృద్ధి దిశగా ఎలా వేగంగా ఎదుగుతున్నాయో వివరించారు. పంచాయతీలు మరియు మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో అభివృద్ధి అవుతుందని స్పష్టం చేశారు. కేంద్ర నిధులు పారదర్శకతతో, ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా వినియోగించేందుకు స్థానిక సంస్థల్లో బిజెపి బలం అత్యవసరమని మంత్రి హితవు పలికారు. బూత్ స్థాయి నుండి ప్రజల మధ్యకు వెళ్లి నరేంద్ర మోదీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చేరవేసి, స్థానిక సమస్యలకు స్పష్టమైన పరిష్కారాలను చూపడానికి ప్రతి కార్యకర్త ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు కసగాని రాజ్ కుమార్,ఎరుకల దివాకర్, ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్, కొంగర రవి డి.చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, జిల్లా రాష్ట్ర నాయకులు మండల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు దీక్ష దివాస్ సన్నాహక సమావేశం

**కేటీఆర్ రాక**

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25, (ప్రజాజ్యోతి):** హనుమకొండలో బుధవారం జరగనున్న దీక్ష దివాస్ సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవనున్నట్లు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తెలిపారు. నవంబర్ 26 నుండి డిసెంబర్ 9 వరకు జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాల నేపథ్యంలో ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ఇక మీడియా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాట్లాడుతూ కడియం శ్రీహరి రాజకీయ ప్రవర్తనపై తీవ్ర విమర్శలు చేసి, ఆయన బహిష్కరణకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రెండు సంవత్సరాల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు.రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోందని, బీజేపీ ద్వంద వైఖరిని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మర్రి యాదవ రెడ్డి, హరి రమాదేవి, కార్పొరేటర్లు చెన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల గొల్లపల్లి.. మృతి చెందిన అందే నీరజ

**వివాహిత మహిళ ఆత్మహత్య**

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి కి చెందిన అ %శీ%దే నీరజ భర్త దేవరాజు వివాహిత మహిళా ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు తెలిపారు .తన భర్త గల్ఫ్ దేశంలో ఉంటున్నట్లు సమాచారం నీరజకు ఒక బాబు ఉన్నాడు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాచర్ల గుండారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేటనవంబర్ 25 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నీది చెక్కును భూక్య మాన్ సింగ్ కు 60 వేల రూపాయల చెక్కును ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ సుడిది రాజేందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజు నాయక్ ,పసుల రాజయ్య ,భూక్య లింగం బోయిని సత్తయ్య ,భూక్య నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలి

**ప్రజా సంక్షేమానికి పథకాల అమలు - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ముస్తాబాద్,నవంబర్ 25( ప్రజా జ్యోతి):**ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆయన వివరించారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి 8871 ఎస్‌హెచ్‌జీలకు రూ. 8 కోట్లు 12 లక్షల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ“మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలన్నీ మహిళల ఆత్మనిర్మాణం కోసం. ప్రతి మహిళా సంఘం సామాజికాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి,” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ గజ్జెల రాజు, పాల్గొన్నారు.